మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలను గోడౌన్‌కు తరలింపు

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో వినియోగించిన నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 885 ఈవీఎంలను తిరిగి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌కు తరలించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసి 50 రోజులు పూర్తైనందున ఈ ఎన్నికపై రాజకీయంగా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో దీంతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ సందర్శించారు. అక్కడి స్ట్రాంగ్ రూం తాళాలు తెరిపించారు. అందులో భద్రపరిచిన ఆయా నియోజకవర్గాల ఈవీఎంలను పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల వారి సమక్షంలోనే వాటిని కలెక్టరేట్‌కు దగ్గరలో గల ఈవీఎం గోడౌన్‌కు తరలించి అక్కడ భద్రపర్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రతినిధిగా హబీబ్, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి గడ్డం విజయ్, టీడీపీ పార్టీ తరుపున బాలకృష్ణ, వైసీపీ తరుపున హుస్సేన్, బీఎస్పీ తరుపున రామకృష్ణ, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఎన్నికల డీటీ రఘు తదితరులు ఉన్నారు.

## డీసీసీబీ చైర్మన్‌గా మామిళ్లపల్లి ?



- విష్ణువర్ధన్‌రెడ్డినే ఏకగ్రీవం చేసేలా సన్నాహాలు
- సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులు..
- చక్రం తిప్పిన మంత్రి జూపల్లి
- ఉమ్మడి జిల్లాలో మొత్తం 15మంది డైరెక్టర్లు
- చైర్మన్ కోసం ప్రయత్నాలు చేసిన కోరమోని ?
- వైస్ చైర్మన్‌తో లెక్క సరిచేసేందుకు వ్యూహాలు
- రేపు డీసీసీబీ చైర్మన్ ఎన్నిక



మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఖాతాలోకి మరో కీలక పదవి చేరనున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ గత నెల రాజీనామా చేయడంతో ప్రస్తుతం చైర్మన్ ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈక్రమంలో చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కాగా రేపు(శుక్రవారం) ఎన్నిక నిర్వహించనున్నట్లు అధికారం యంత్రాంగం ప్రకటించింది. డీసీసీబీలో మొత్తం 15మంది డైరెక్టర్లు ఉండగా ముగ్గురు డైరెక్టర్లు చైర్మన్ పదవి కోస పోటీ చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీకి ఖాతాలోకి చైర్మన్ పదవి చేరనున్నట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ సీనియర్ నేత, డీసీసీబీ డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని చైర్మన్‌గా ఏకగ్రీవం చేసేందుకు మంతనాలు జరుపుతున్నారు. అయితే చైర్మన్ పవి కోసం మరో డైరెక్టర్, మంజులారెడ్డి, ప్రస్తుత ఇన్‌చార్జి చైర్మన్ కోరమోని వెంకటయ్య ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

**రేపు డీసీసీబీ చైర్మన్ ఎన్నిక**

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ ఎన్నికల షెడ్యూల్ ఖరారైన సంగతి తెలిసిందే. ఈమేరకు ఈనెల23న బ్యాంక్ ఆవరణలోనే ఎన్నిక నిర్వహిస్తున్నట్లు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి టైటాస్‌పాల్ తెలిపారు. గత కొంత కాలంగా డీసీసీబీ చైర్మన్ చిట్యాల నిజాంపాషా అనారోగ్యం కారణంగా గత నెల 30వ పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో చైర్మన్ ఎన్నికల అనివార్యమైంది. దీంతో ఇన్‌చార్జి చైర్మన్‌గా కోరమోని వెంకటయ్య కొనసాగుతున్నారు.

**బీఆర్ఎస్ నుంచి 'చేయి'జారి..**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా చిట్యాల నిజాంపాషా - మిగతా3లో..

## పర్యాటక రంగానికి ప్రాధాన్యత..



- ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద మహావృక్షం పిల్లలమర్రి
- పిల్లలమర్రి వద్ద రెస్టారెంట్, ల్యాండ్‌స్కేప్
- టూరిజం ద్వారా యువతకు ఉపాధి
- పిల్లలమర్రి ప్రారంభోత్సవంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పర్యాటక రంగంతో పాటు, అన్నిరంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద, అత్యంత ప్రాముఖ్యత కలిగిన మహబూబ్‌నగర్ పిల్లలమర్రి వృక్షాన్ని బుధవారం మంత్రి ప్రారంభించి సందర్శకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ టూరిజం అభివృద్ధి ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని మధ్య ఆసియా దేశాలలో సైతం పర్యాటక రంగం ద్వారా జాతీయ ఆదాయాన్ని పొందుతున్నారని, జీవన ప్రమాణాలు సైతం బాగున్నాయని,అలాంటిది ప్రత్యేకించి భారతదేశం లాంటి చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు, పర్యాటక ప్రాంతాల ఉన్న దేశంలో, తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకించి మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వీటన్నింటిపై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా టూరిజం ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు, టూరిజంకు మార్కెట్ చేయాల్సి ఉందని అన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో వారానికి ఒకరోజు కనీసం ఆహ్లాద వాతావరణాన్ని పొందాల్సి ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత పెడదారి పట్టకుండా టూరిజం ద్వారా వారికి ఉపాధి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు మంచి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మహబూబ్‌నగర్ సవమీపంలోని పిల్లలమర్రి మహావృక్షం మొదలు ఎక్కడుందో ఇప్పటివరకు ఎవరూ గుర్తు పట్టలేదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలలో సౌకర్యాలను కల్పిస్తామని,ముఖ్యంగా పిల్లలమర్రి వద్ద రెస్టారెంట్, ల్యాండ్‌స్కేప్, టాయిలెట్స్, పర్యాటకులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిలో భాగంగా మొదటి విడతన మహబూబ్‌నగర్ నుండి వసతుల కల్పనకు శ్రీకారం చుట్టనున్నామని, ఇందులో భాగంగా తక్షణమే రూ. 5 కోట్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నల్లమల అభయారణ్యం, మల్లెల తీర్థం, సోమశిల, ఫర్హాబాద్, వ్యూపాయింట్ వంటి అనేక ప్రాంతాలు ఉన్నాయని, అంతేకాక సరళాసాగర్, కోయిల్‌సాగర్, మన్యం కొండ, కురుమూర్తి వంటి దేవాలయాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, వీటన్నింటిని కలిపే విధంగా టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు జిల్లాలో 150 కి.మీ. నిడివి కలిగిన కృష్ణానది ఉందని, కృష్ణ తిరుగు జలాలలో వాటర్ స్పోర్ట్స్‌తో పాటు, బోటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి టూరిజం ద్వారా ఆదాయాన్ని పొందేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు ఉన్నాయని రామప్ప, పాండవుల గుట్ట, గోల్కొండకోట వంటి ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వీటన్నింటిలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు, రాష్ట్రంలో టెంపుల్ టూరిజాన్ని ఎకో టూరిజాన్ని సైతం అభివృద్ధి చేస్తామని, అవసరమైతే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో టూరిజం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని టూరిజంలో ఉన్న నిరర్థక ఆస్తులన్నింటిని అందుబాటులోకి తీసుకొస్తామని, టూరిజం ఆదాయాన్ని పెంచుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, పర్యాటకశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్, జిల్లా పర్యాటక ఇంఛార్జి అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అటవిశాఖ అధికారి సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు , అధికారులు మంత్రి వెంట ఉన్నారు.







పిల్లలమర్రి పార్కును ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

### మహిళలు స్వశక్తితో ఎదగాలి...

## మహిళా సాధికారత సాధించాలి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాత వార్త:** పొదుపు సంఘాల ద్వారా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే చేయూతను సద్వినియోగం చేసుకొని, మహిళలు స్వశక్తితో ఎదగాలని తద్వారా మహిళా సాధికారత సాధించాలని నాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం ద్వారా పాడి గేదేలు, పెరటికోళ్ల పెంపకంపై మండల స్థాయి సెర్ప్, మెప్మా అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో పాడి పశువుల పెంపకం, పెరటికోళ్ల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే పనులను వేగవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ హాజరై మాట్లాడుతూ మహిళల కోసం బ్యాంక్ లీకేజీ, శ్రీనిధి ద్వారా కోట్ల రూ॥లను ప్రభుత్వం కేటాయిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు తమ కుటుంబాల కోసం వారి జీవనోపాధికి సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతారనా న్నరు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 13,086 స్వయం సహాయక పొదుపు సంఘాలు, గ్రామ సహాయక సంఘాలు 617 ఉండగా 1,46,446 మంది సభ్యులు మహిళా సంఘాల్లో కొనసాగుతున్నారని తెలిపారు. చురుకైన మహిళలను గుర్తించి వారికి బ్యాంకు లింకేజీ ద్వారా పెరటికోళ్ల పెంపకం, గేదేలు, పౌల్ట్రీ, చిన్న పరిశ్రమలు, ఎంటర్ ప్రైజెస్, ఈ సేవ, నాటు కోళ్ల పెంపకం, వ్యవసాయ యంత్రాల పరికరాల అద్దె నిర్వహణ లాంటి స్వయం ఉపాధి పనులను కల్పించడం ద్వారా మహిళలు ఉన్నతంగా ఎదుగుతారన్నారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘం అధ్యక్షురాళ్లను భాగస్వామ్యం చేశామని, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే దుస్తులను మహిళా సంఘాల ద్వారా టైలరింగ్ చేయించి పాఠశాలలు ప్రారంభం కాక ముందే విద్యార్థులకు ఒక జత అందించామన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి పనిలో మహిళా సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. కలెక్టరేట్‌లో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, నేడు నిర్వహించిన సమావేశాల్లో క్యాంటీన్ -మిగతా3లో..



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశానికి హాజరైన అధికారులు

### షూ అందజేయాలనే

## ఆలోచన ఇక్కడినుంచి పుట్టింది

**యన్మన్‌గండ్ల పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**జడ్చర్ల,ఆగస్టు 21 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ అందజేయాలనే ఆలోచన తనకు యన్మన్‌గండ్ల పాఠశాల విద్యార్థులను చూసినప్పుడే కలిగిందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. నవాబ్‌పేట మండలంలోని యన్మన్ గండ్ల గ్రామంలో జడ్పీహెచ్ఎస్, యుపిఎస్ పాఠశాలలోని విద్యార్థులు ఎమ్మెల్యే కానుకగా అందిస్తున్న షూ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ షూ ఇవ్వాలనే ఆలోచన వచ్చింది యన్మన్‌గండ్ల గ్రామవిద్యార్థుల ద్వారానే అన్నారు. గత సంవత్సరం పాదయాత్ర చేస్తూ గ్రామం మీదుగా వెళ్తుంటే విద్యార్థులు చెప్పులు లేకుండా నడుచుకుంటూ వెళ్తున్న పరిస్థితిని చూసి ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పాఠశాలల అభివృద్ధి శూన్యమన్నారు. యుపిఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు కావలసిన అదనపు గదులు, టాయిలెట్స్, నిర్మాణానికి కృషి -మిగతా3లో..



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

### వైద్య కళాశాల నిర్మాణ పనులు

## త్వరగా పూర్తి చేయాలి



వైద్య కళాశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి ఆగస్టు 21 ప్రభాతవార్త :** వైద్య కళాశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం వైద్య కళాశాలను సందర్శించి జరుగుచున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మూడవ బ్యాచ్ మెడికల్ విద్యార్థులు అక్టోబర్ నెలలో రానున్నారని అందువల్ల పనుల్లో వేగం పెంచాలన్నారు. సెప్టెంబర్ 20 నాటికి బాలికల వసతి భవనం, ప్రిన్సిపాల్ వసతి గృహం పూర్తిచేసి తాళం వేసి ఇవ్వాలని సూచించారు. రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, ప్రహరీ గోడ, మెయిన్ గేట్ వంటివి పూర్తిస్థాయిలో చేసి ఇవ్వాలన్నారు. వైద్య కళాశాలలో నూతన తరగతి గదులు, బాలుర, బాలికల హాస్టల్, సిబ్బంది కార్యాలయ ఛాంబర్ డిసెంబర్ 25 నాటికి పూర్తిచేసి ఇవ్వాలని - మిగతా3లో..

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశం
- అధికారులతో పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్ష
- శిల్పారామం, ట్యాంక్‌బండ్ సందర్శన
- మయూరి ఎకో పార్కు వద్ద హరిత హోటల్ నిర్మించాలి
- మంత్రికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి విన్నపం

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 21 ప్రభాతవార్త :** జిల్లాలో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జిల్లా పర్యాటక శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పర్యాటకశాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ టూరిజంకు సంబంధించి పిల్లలమర్రి, మిని ట్యాంక్ బండ్, పాత కలెక్టరేట్ పరిధి నిర్మాణంలో ఉన్న 3 స్టార్ హోటల్, ఎకో పార్కులో చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. ఎకో పార్కులో చేపట్టే పనులపై త్వరలోనే రాష్ట్ర అటవిశాఖ మంత్రితో మాట్లాడి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు. మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న మిని ట్యాంక్ బండ్‌కు పర్యాటకులు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున అక్కడ చేపట్టిన పనులను పూర్తిచేసే విషయంపై అధికారులు దృష్టి సారించాలని, ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని అన్నారు. అలాగే మిని ట్యాంక్ బండ్‌ను దగ్గరలో ఉన్న కాలువ ద్వారా కృష్ణ నీటితో నింపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అన్నారు పాత కలెక్టరేట్‌లో నిర్మాణం చేపట్టిన 3 స్టార్ హోటల్ నిర్మాణ పనులను కొనసాగించాలని అన్నారు. శిల్పారామంలోని షాపులను మహిళా సంఘాలు, చేతి వృత్తుల వారికి షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు పిల్లలమర్రిలో ల్యాండ్ స్కేప్‌తో పాటు, ఫౌంటెన్, చిల్డ్రన్స్ పార్కు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. వీటన్నింటిని నిర్దేశించిన కాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మయూరి ఎకో పార్కు వెనుక వైపున హరిత హోటల్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ, అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, పర్యాటకశాఖ ఎండి ప్రకాష్‌రెడ్డి, పర్యాటక శాఖ చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్, పర్యాటక శాఖ మంత్రి అడిషనల్ పిఎస్ నాగార్జున, డిఈ పరుషవేది, పర్యాటక శాఖ ఇంఛార్జి అధికారి యు. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు. అంతకు ముందు మంత్రి పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిర్మాణంలో ఉన్న 3 స్టార్ హోటల్ పనులను తనిఖీ చేశారు. అంతేకాక రామయ్యబౌలి సమీపంలో ఉన్న మిని శిల్పారామంను, ట్యాంక్ బండ్‌ను సందర్శించారు. అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిరబోయితో కలసి జిల్లాలో చేపట్టిన పర్యాటకశాఖ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లికృష్ణారావు

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను

## సత్వరం పరిష్కరించాలి...



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భూముల క్రమబద్ధీకరణ కొరకు చేపట్టాల్సిన చర్యల పట్ల సంబంధిత టీం సభ్యులైన రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించే విధంగా అందరూ యాప్ ను వెంటనే డౌన్ లోడ్ చేసుకోవాలని - మిగతా3లో..

## భారత్ బంద్ విజయవంతం

**సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి: పత్తి గోపాల్**


భారత్ బంద్‌లో పాల్గొన్న యువకులు, నాయకులు

**మహ్మదాబాద్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో భారత్ బంద్‌ను ప్రశాంతంగా విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పత్తి గోపాల్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రిజర్వేషన్లపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీల్లో విభేదాలు సృష్టించడానికి ఈ వర్గీకరణ తీసుకొచ్చారని అన్నారు. వెంటనే సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెనకకు తీసుకోవాలన్నారు. ఈ భారత్ బంద్ సందర్భంగా ఉమ్మడి గండీడ్ మండలంలోని మాలలందరు కలిసి విద్యా సంస్థలను, కళాశాలలను, వ్యాపార సంస్థలను పూర్తిగా బంద్ చేసి భారత్ బంద్‌ను విజయవంతం చేశారు. భారత్ బంద్ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి దస్తయ్య, మహ్మదాబాద్ జైభీమ్ యువజన సంఘం అధ్యక్షులు తలారి రంగయ్య, యువజన సంఘం సభ్యులు ఆర్.కేశవులు, ఆర్.దాసు. ఎ.వెంకటయ్య, మల్లేష్, శశికుమార్, తలారి బాలరాజు, బాలయ్య,ఆర్.దస్తయ్య, జయప్రకాష్, రాకేష్, సుధాకర్, వంశి, నిర్మల్, చరణ్, నిరంజన్, బి. కురుమయ్య, నంచర్ల కొమిరెడ్డిపల్లి వాస్తవ్యులు బ్యాగరి సత్తయ్య, కుర్మయ్య, కామిసి కృష్ణయ్య పాల్గొన్నారు.

## మక్తల్ మహా ధర్నాకు తరలిరండి బిఆర్ఎస్ పిలుపు

**ఆత్మకూర్ ఆగష్టు 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామంటూ ప్రగల్బాలు పలికి మోసపూరితంగా వ్యవహరిస్తున్న విషయాన్ని వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు మొత్తం నియోజకవర్గ కేంద్రంలోని జరగనున్న రైతుల ధర్నాను నియోజకవర్గం రైతులు పెద్ద ఎత్తున మహా ధర్నాకు తరలిరావాలని ఆత్మకూరు మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజు అయన ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఎలాంటి షరతుల లేకుండా 2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని తద్వారా రైతాంగానికి మేలు చేసిన వారు అవుతారని అలా కాకుండా రాష్ట్ర మంత్రివర్గం ఒక మాట ముఖ్యమంత్రి ఒక మాట చెబుతూ రైతులను అయోమయానికి గురి చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతు భరోసా నిధులు విడుదల చేయకుండా రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం మెడలు వంచి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ వర్తింప చేసే వరకు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలను తీవ్రతరం చేస్తుందని ఆయన తెలిపారు.

## రైతు ధర్నాకు తరలిరండి

**బిఆర్ఎస్ మక్తల్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హన్మంతు**



**మక్తల్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రైతులకు గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన భూమి మేరకు తక్షణమే రైతులందరి రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో నిర్వహించే రైతు ధర్నాకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు జుట్ల హన్మంతు కోరారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించే ఈ ధర్నాకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఇప్పటివరకు కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని సాక్షాత్తు మంత్రులే ఒప్పుకుంటున్నారన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అందరి రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ విధానాలను ఎండగడతాం..

**బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్**



**ఆత్మకూర్ ఆగష్టు 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఒలంపిస్తున్నటు వంటి ప్రజావ్యతిరేక విధానాలను రైతులు వ్యతిరేక విధానాలను ఎండగడతామని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ వెల్లడించారు. ఈ నేరపు ఆయన బుధవారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి దశనులు ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషించినందువల్ల బిజెపి రాష్ట్ర నాయకత్వం గుర్తించి బుధవారం రోజు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లుగా ఆయన వెల్లడించారు. రాష్ట్ర పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రైతు శ్రేయస్సు కోసం యువజన సమస్యలపై పోరాడేందుకు బీజేవైఎం అగ్రభాగానందిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగ నియామకాలను భర్తీ చేసేందుకు గాను ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాటలను ఉదృతం చేస్తామని ఎన్నికల హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదిసేందుకు బీజేవైఎం కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఆయన అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ వర్తింప చేస్తాం

**ఆత్మకూర్ ఆగష్టు 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ వర్తింప చేస్తామని నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం రోజు ఆయన ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఇప్పటికే సంపూర్ణంగా రుణమాఫీ కాలేదని సాంకేతిక కారణాల వల్ల కొన్ని నిలిచిపోయాయని ఈ విషయాన్ని కార్యకర్తలు రైతులకు వివరించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క కాలంలో రూపాయలు రెండు లక్షల రుణమాఫీ చేసి వ్యవసాయాన్ని పండగ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రుణమాఫీ విషయం పై ప్రతి పక్ష పార్టీలు అనవసరమైన రాద్ధాంతం చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దాదాపు 70 % రైతులకు రుణమాఫీని వర్తింపజేశామని మరో 30% రైతాంగానికి త్వరలోనే రుణమాఫీ వర్తింపజేయనున్నట్లుగా ఆయన వెల్లడించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రుణమాఫీ పై రైతులందులకున్న సందిగ్ధతను తొలగింపజేసేందుకు పనిచేయాలని ఆయన సూచించారు. ఆయన వెంబడి ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్,వెంకట్,రాములు , శ్రీనివాసులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి యూరియా కొరత లేకుండా చూడండి

**మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి**



**మక్తల్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మక్తల్ పరిసర ప్రాంతాల్లోని రైతులకు సకాలంలో పరిసర ప్రాంతాల్లోని రైతులకు సకాలంలో యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, తక్షణమే అధికారులు స్పందించి, రైతాంగానికి యూరియా కొరత రాకుండా చూడాలని మాజీ ఎంపిటిపి జి. బలరాంరెడ్డి అన్నారు. రైతులకు అవసరమైన యూరియా పంపిణీ చేయడంలో తెలంగాణ సర్కార్ విఫలం చెందిందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. సబ్సిడిలపై లభించే యూరియాను కొందరు వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి రూ. 370లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. రైతులకు ప్రస్తుతం యూరియా అత్యవసరం అనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియాను సొసైటీల ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని, అదేవిధంగా ఎక్కువ ధరకు అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**తెల్కపల్లి,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1987,88 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు గురువారం తెల్కపల్లి మండల పరిధిలోని రాకొండ సమీపంలో గల శివ ఫంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులందరు వారి చిన్ననాటి జ్ఞాపకాలను యాది చేసుకున్నారు. దాదాపు 40 మంది ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు ఒక్కచోట చేరటం ఎంతో ఆనందించారు. గత 30 సంవత్సరాల క్రితం విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఎవరి దారిన వారు వెళ్లిపోయిన స్నేహితులు ఒక్కచోట చేరి ఎంతో ఆనందంలో మునిగి తేలారు. వారి జ్ఞాపకాలను చిలిపి చేష్టలను, పాఠశాలలో ఉపాధ్యాయుల తీరును జ్ఞప్తికి తెచ్చుకున్నారు. అదేవిదంగా వారిపిల్లల భవిష్యత్తు కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని ఈ సందర్భంగా చర్చించుకున్నారు. భవిష్యత్తులో స్నేహితులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తిన తలో చేయి వేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, తమకు చదువులు చెప్పిన గురువులను జ్ఞప్తికి తెచ్చుకోవాలని అనుకున్నారు. అనంతరం అందరు కలిసి భోజనాలు చేసుకుని కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో 1987,88 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ సభ్యులు కలుసుకున్నారు.

## పిడుగుపాటుకు పాడి ఆవుల మృతి



**ఉప్పునుంతల,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాడూరు గ్రామంలో పిడుగుపాటుకు గురై మూడు పాడి ఆవులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. తాడూరు గ్రామానికి చెందిన బూరం విష్ణుకు చెందిన పాడి ఆవులతో పాల వ్యాపారం చేస్తున్నాడు. రోజు మాదిరిగా పాడి ఆవులను సొంత వ్యవసాయ పొలంలో కట్టేసి ఉండగా మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుకు గురై మూడు జెర్సీ(పాడి) ఆవులు అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. దీంతో దాదాపు రెండున్నర లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు రోదిస్తూ తెలిపాడు. జెర్సీ ఆవులు అకాల మృతితో జీవనోపాధిని కోల్పోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితుడు రోదిస్తూ వేడుకున్నారు.

# ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల స్క్రూటీని కొరకు ప్రత్యేక బృందం

**- ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**

**- ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, సమావేశానికి హాజరైన అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్దీకరణ కోసం ధరకాస్తు చేసుకున్న లేఅవుట్ ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియకు పర్యవేక్షణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి అత్యంత పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల క్రమబద్ధీకరణపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, సాగునీటి పారుదల, మున్సిపల్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని, ధరకాస్తులు న్యాయబద్దంగా ఉన్న వాటిని గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా భూముల రెగ్యులరైజ్‌కు పూర్తి స్థాయి పత్రాలు న్యాయబద్దంగా ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 2020 సంవత్సరం నాటికి ధరఖాస్తు చేసుకున్న 67,603ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యటించి న్యాయబద్ధమైన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల పరిధి స్థాయిలో 23,069 ధరఖాస్తులు, 4 మున్సిపాలిటిల పరిధిలో 43,994 ధరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు జిల్లా స్థాయి నుంచి అందించడం జరుగుతుందన్నారు. ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధి విధానాలను అనుసరించి న్యాయపరమైన ధరకాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల స్క్రూటీని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తులపై ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వానికి నష్టం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ ధరఖాస్తుల ధృవీకరణ కోసం నేటి నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోవు 3 నెలల వ్యధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అధికారులు తమ సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వారి సందేహాలను నివృత్తి చేశారు. పర్యవేక్షణ బృందాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్.ఆర్.ఎస్ విధివిధానాలను దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రాంమోహన్‌రావు, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు తదితరులు ఉన్నారు.

# మహిళలపై జరుగుతున్న దారుణ ఖాండను అరికట్టాలి

**బంగ్లాదేశ్ హిందువులకు రక్షణ కల్పించాలి..**

**హింసకు పాల్పడిన దుండగులను శిక్షించాలి..**

**హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ..**


నిరసన వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు


కృష్ణవేణి చౌక్ లో ధర్నా చేస్తున్న సంఘాల ఐక్య వేదిక

**గద్వాల ఆగష్టు, 21 ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో వున్న హిందువులను రక్షించాలని వారిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దాడులను పాల్పడ్డ దుండగులను శిక్షించాలని గద్వాల హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసనగా బుధవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై, హిందూ దేవాలయాలు పై దాడులను నిరసిస్తూ గద్వాల పట్టణంలో బంద్ నిర్వహించారు. హిందూ సంఘాల కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీ నేతలు, ధార్మిక సంస్థ కార్యకర్తలు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ పాల్గొన్నారు. గద్వాల్ లోని సోమనాద్రి కోట నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కాషాయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో జరిగే హిందు వులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో నేతలు ఖండించారు. అనంతరం జరిగిన సభలో వివిధ వర్గాల ప్రతినిధులు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ లో కేవలం హిందువుల ఇళ్లపై, దేవాలయాల పై, మహిళల పై దాడులు చేస్తున్నారని, మైనారిటీలుగా వున్నా హిందువాల్లపై దాడులను అక్కడున్న ప్రభుత్వం అడ్డుకట్ట వేయలేకపోతుందని విమర్శించారు. కేంద్రం వెంటనే ఆ దేశం తో దౌత్య నీతి జరపాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోని అంతర్జాతీయ సంస్థల, మానవ హక్కుల సంఘాలు, సంస్థలు, హిందువులపై జరిగే మరణహోమన్ని అరికట్టేవిధంగా బంగ్లాదేశ్ పై ఒత్తిడి పెంచాలని నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, రెడ్డి కుల సంఘం, వాల్మీకి కుల సంఘం, ఆర్య వైశ్య సంఘం, బ్రాహ్మణ సంఘం, పలు రాజకీయ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# నేటి నుండి హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా ఉర్సు ప్రారంభం


దేవరకద్రలో మోహ్మద్ గౌస్‌బాబా దర్గా

**దేవరకద్ర,ఆగష్టు 21 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో కొలువుదీరిన హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా 4వ ఉర్సు వేడుకలు గురువారం అత్యంత ఘనంగా ప్రారంభం కానున్నాయి.ప్రతి ఏడాది మొహ్మద్ గౌస్‌బాబా కుమారుడు మొహ్మద్ మక్దూమ్‌బాబా సజ్జాదెనషీన్,కార్యనిర్వాహకుడు షేక్ మైనద్దీన్ సారథ్యంలో ఈ ఉర్సు వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ నెల 23న ఉర్సు వేడుకలు ముగుస్తాయి.

**విశేషోత్స వాలు..** ఈ సందర్భంగా దేవరకద్రలో ఉర్సు మొదటిరోజు రాత్రి 9గంటలకు గుసూల్‌షరీఫ్ కార్యక్రమంతో దర్గా ఉర్సు వేడుకలకు శ్రీకారం చుడుతారు.అలాగే 22న సందల్‌షరీఫ్ (గందోత్సవం) కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఆ రోజు మద్యాహ్నం 1కు హైద్రాబాద్‌లోని రహ్మత్‌నగర్‌లో ఉన్న కే,భాస్కరాచారి ఇంటి నుండి గందాన్ని తీసుకొని సాయంత్రం 4కు దేవరకద్రకు వస్తారు.అనంతరం దేవరకద్రలో బాబా గందాన్ని పెద్దఎత్తున ఊరేగిస్తారు.23న ఖత్మే ఖరాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దర్గా బాబా దర్గా సేవాసమితి అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు.ఉర్సు వేడుకల సందర్భంగా హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా సమాదిని రకరకాల పూలతో అలంకరిస్తారు.అలాగే దర్గాను రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా ముస్తాబుచేస్తారు.ఈ కార్యక్రమంలో పాల్గోనడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో దేవరకద్రకు తరలివస్తున్నారు.

# అత్యాచార ఘటన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**మాజీ జెడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య**


వైద్యులు, వైద్య సిబ్బంది చేస్తున్న ధర్నాకు మద్దతు ఇస్తున్న జడ్పి మాజీ చైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్ లు

**గద్వాల,ఆగష్టు 21 ప్రభాతవార్త :** కోల్‌కత్త లోని ప్రభుత్వ ఆర్జీకర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఈనెల 9న మహిళా డాక్టర్ అత్యాచారం, హత్యకు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ కేశవ్ డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో కోల్‌కత్త మహిళా డాక్టర్ పై జరిగిన ఘటనకు వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ల నిరసనకు మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దవాఖానల లో వైద్య సిబ్బందికి, మహిళలకు రక్షణ కల్పించాలని మహిళల పట్ల గౌరవ మర్యాదలు కల్పించే వరకు ఉద్యమాల జరుగుతుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లప్ప, పులిపాటి వెంకటేష్, నరహరి గౌడ్‌చ, డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు, కొటేష్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, రంజిత్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, గోపాల్ వర్మ, కేడిఆర్ మధు, కుర్వ శ్రీనివాసులు, ఆనంద్ గౌడ్, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**

## ఎరుకల సామాజిక వర్గానికి ఇవ్వాలి:రాష్ట్ర ఉపాధ్యక్షుడు వోలగమన్ బలరాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎరుకల పోరాట సమితి సభ్యులు

**పెబ్బేర్ ఆగష్టు 21 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వోలగమన్ బలరాం ఎరుకలి మాట్లాడుతూ ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఎరుకల సామాజిక వర్గానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గాలున్న వర్గం రావడానికి ఎరుకల సామిజిక వర్గం ఎంతో కష్టపడిందని వారు తెలిపారు. ఎరుకల హక్కుల పోరాట సమితి 1997 ఆగష్టు 3న ఏర్పడి నేటి వరకు 2024 ఆగష్టు 3కు 27 సంవత్సరాలు పూర్తి కావస్తుంది ఈ యొక్క 27 సంవత్సరాల కాలంలో పూర్తిగా ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసమే సంఘం పని చేసింది. 1998 సంత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లెకు కురూ పాదయాత్ర ను వేయి కిలోమీటర్లు చేసి ఎరుకల జాతీకి వెలకట్టలేని సామాజిక గౌరవాన్ని తీసుకురావడం జరిగింది. 1999 లో సవంత్సరంలో విజయవాడ నుంచి గుంటూరు అంబేద్కర్ భవన్ వరకు పాదయాత్ర నిర్వహించి ఇలా ఎన్నో తిరుగులేని పోరాటాలు చేసి మా కుల అభివృద్ధి కోసం చాలా కష్టపడి ఇంత ముందుకు తీసుకోచ్చామని ఎరుక జాతీకి వెలకట్టలేని సామాజిక గౌరవాన్ని తీసుకోచ్చాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాటంలో సమితి నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు జాబ్ మేళా...

**ఉపాధికల్పనాధికారి ప్రియాంక...**



**గద్వాల, ఆగష్టు 21 ప్రభాతవార్త :** గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు హైదరాబాద్, గద్వాలలోని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించేందకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తేదీన ఉదయం 11 గంటలకు బీసీ స్టడీ సర్కిల్, గద్వాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల వయసు ఉండి ఎస్.ఎస్.సి ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండవలెనని, ఇందులో ఎంపికైనా నిరుద్యోగులకు శిక్షణ అనంతరం ఉపాధి కల్పిస్తూ హైదరాబాద్, కర్నూల్, గద్వాల్ జిల్లాలోని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లుగా తెలిపారు. పదవ తరగతి ఆపైన అర్హత గల వారికి జోషిత గ్రూప్ కంపెనీ హైదరాబాద్ నందు, పదవ తరగతి, ఇంటర్ లేదా డిగ్రీ అర్హత గల వారికి వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీ గద్వాల, కర్నూలు నందు ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. యువత ఎట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## 21 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

**దేవరకద్ర,ఆగష్టు 21 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం బుధవారం 21ఫీట్లకు చేరింది.జూరాలనుండి కృష్ణాజలాలను కోయిల్‌సాగర్‌లోకి తరలింపు కొనసాగుతుంది.అలాగే ప్రాజెక్టునుండి ఆయకట్టుకు కుడి,ఎడమకాలువల ద్వారా నీటిసరఫరా కూడ కొనసాగుతుంది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5ఫీట్లు.

## నేటి దేవరకద్ర ధర్నాలో పాల్గొనాలి..!!

**బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తూము**

**భూత్పూర్,ఆగష్టు 21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగష్టు 15లోపు రైతులం దరికి రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిందని,ఇందుకు నిరసనగా 22వ తేది ఉదయం 10గంటలకు దేవరకద్రలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో రైతులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ధర్నా నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ భూత్పూర్ మండల ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.రుణమాఫీ పొందని, ఇంతవరకు అందుకోలేని రైతులు బీఆర్ఎస్ చేపట్టిన ధర్నాలో పాల్గొనాలని తూము శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## రిసెప్షన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల..!!



**భూత్పూర్,ఆగష్టు 21,ప్రభాతవార్త :** బుధవారం జరిగిన మాజీ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు మన్నె సత్య నారాయ ణరెడ్డి కుమారుడు మన్నె అచ్యుత్‌రెడ్డి వివాహ రిసెప్షన్‌లో దేవ రకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,సత్తూర్ అశోక్‌గౌడ్,దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్,బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ బాలుడు మృతి

**ఇటిక్యాల ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోపాల్‌దిన్నె గ్రామానికి చెందిన 9 ఏళ్ల వేణుగోపాల్ అనే బాలుడు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు వివరాల మేరకు రేపల్లె గ్రామానికి చెందిన బోయ బజారి అమ్మమ్మ గ్రామమైన గోపాల్‌దిన్నె గ్రామంలో 10 సంవత్సరాలుగా గుడిసె వేసుకొని జీవనం సాగిస్తుండగా వారికి భార్య ఒక కుతురు ఒక కుమారుడు తో కలిసి నివాసం ఉంటుండగా యధావిధిగా మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో భోజనం చేసి అందరూ నిద్రించారు. 11:30 గంటల సమయంలో బాలుడు నిద్ర నుండి లేచి తండ్రిని లేపి నాకు వాంతులకు వస్తుందని అలాగే ఊపిరి ఆడటం లేదని నీళ్ల తాగుతానని చెప్పడంతో తండ్రి నీళ్ల తెచ్చి కుమారుడికి తాపగా అంతలోనే మంచం కింద పాము తండ్రికి కనిపించగా పాము కరిచి ఉండవచ్చని గ్రహించి వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించినట్లు చికిత్స అనంతరం డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అదే రాత్రి కర్నూల్ ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు చికిత్స నుండి కోలుకోలేక వేణుగోపాల్ అనే బాలుడు బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు డాక్టర్లు తెలుపగా నా కుమారుడు పాము కాటు వల్లే చనిపోయి ఉండవచ్చని తండ్రి బోయ బజారి ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను
## సత్వరం పరిష్కరించాలి...

**మొదటి పేజీ తరువాయి భాగం..**
అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకోని, దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేట్ స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని, ప్రభుత్వ భూములు అయితే ఎట్టి పరిస్థితిలోనూ వాటిని రెగ్యులర్ చేయకూడదని సూచించారు. ఈ విషయంలోఎలాంటి తప్పిదాలకు ఆస్కరం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2020 లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే రెగ్యులర్ చేయాలని అందుకు అవసరమైన పత్రాలను సరి చూసుకోవాలని అన్నారు. టీం సభ్యులందరూ సమన్వయంతో పని చేస్తూ మొదటి రోజు కనీసం 100 దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్య చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ టీం సభ్యులకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారం తెలిపే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు (రెవెన్యూ) నర్సింగ్‌రావు (యల్.బి) జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు స్వశక్తితో ఎదగాలి...
## మహిళా సాధికారత సాధించాలి...

**మొదటి పేజీ తరువాయి భాగం..**
నుంచి దాదాపుగా 15వేల వరకు వాటర్ బాటిళ్లు, టీ బిస్కెట్లను తీసుకొని రావడంతో మహిళలకు చేయూతనందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను పారిశ్రామిక రంగంలో రాణించేలా 14 రంగాల్లో 3,897,50లక్షలతో రుణాలను అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలు, వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. పాడి గేదేల పెంపకం, పెరటికోళ్ల పెంపకంపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గేదే జాతుల రకాలు, పాల ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి చిన్న ఓబులేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పారిపరిశ్రమాభివృద్ధి ధనరాజ్, అధికారులు తదితరులు ఉన్నారు.

### వైద్య కళాశాల నిర్మాణ పనులు
## త్వరగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**
ఆదేశించారు. 184 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కళాశాల భవనాలకు ఇప్పటికే 90 కోట్లు ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు పని అయిన వాటికి బిల్లు చేసి సమర్పించాలని సూచించారు. 50 ఎకరాల స్థలంలో రూ.184 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నూతన వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణంలో ఉన్న భవనాలను కలెక్టర్ కలియతిరిగి పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ సునందిని, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేస్య నాయక్, డి.ఈ సీతారామస్వామి, కాంట్రాక్టరు, ఎ.ఈ లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పీయూలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

**బ్రోచర్‌ను ఆవిష్కరించిన రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 21 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలో అర్థశాస్త్ర విభాగం, ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసోర్చ్ దక్షిణ ప్రాంత కేంద్రం (హైదరాబాద్)లు సంయక్తంగా మూడు రోజుల రీసెర్చ్ మెథడాలజీ ఫర్ ఫ్యాకల్టీ మెంబర్స్ అనే అంశంపై సెప్టెంబర్ నెల 25,26,27 తేదీలలో సదస్సు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి, విభాగ అధ్యాపకులతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం రీసెర్చ్ స్కాలర్స్, డిగ్రీ, పిజి, అధ్యాపకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొ॥ సుధాకర్‌రెడ్డి ముఖ్య వక్తగా హాజరు కానున్నారని,అర్థశాస్త్రంలో జరిగే నూతన పోకడలు, దేశాభివృద్ధిలో అర్థశాస్త్రం ప్రాముఖ్యత మొదలగు విషయాల గురించి వక్తలు ప్రసంగిస్తారని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ డా. జమ్మికార్థన్, అధ్యాపకులు డా. వెంకట రాఘవేందర్, డా.శివలింగం, రాజు, డా.నాగం కుమారస్వామి, డా. అర్జున్‌కుమార్, డా. శ్రీధర్‌రెడ్డి, డా. పర్వతాలు, డా.ప్రభాకర్‌రెడ్డి, గాలెన్న, డా. సైలాస్ పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్, అధ్యాపక బృందం

## కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పెబ్బేరు ఆగష్టు 21 ప్రభాతవార్త :** పెబ్బేర్ మున్సిపల్ లోని పూరపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు ప్రేస్ మీట్ పెట్టడం జరిగింది. పెబ్బేర్ కు సంత ముఖ్యమని కానీ నాయకుల మధ్య అంత ఇబ్బందుల పాలైందని దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మీరు తీర్మానం ఇవ్వండి అని అడిగితే ఫిబ్రవరి 7వ తారీఖున తీర్మానం ఇచ్చాం. ఇచ్చి కూడా 8 నెలలు గడుస్తున్న దీనిపై ఎమ్మెల్యే కాని మంత్రి కానీ మాట్లాడుతుంటే ఆశాస్పదంగా ఉందని మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, సాయినాథ్ తెలిపారు. మీరు ఇప్పటికైనా పూజారులతో మాట్లాడి సంత స్థలం సంతకే చెందేటట్లు వారికి వేరే దగ్గర ఇచ్చేటట్లు మీ ప్రభుత్వం నుంచి మీరు ఒత్తిడి చేసి సహకరిస్తారని మేము కోరుతున్నాం మీరు పోరాడి సంతను సంతకే చెందేటట్లు చేస్తే నక్కల్లాక కాదు సింహములాక మిమ్మల్ని పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని వాళ్ళు తెలియజేశారు. వైస్ చైర్మన్ కరేస్వామి కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, బాబు, పార్వతమ్మ, పద్మ, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలి

**బిఎల్ఓల శిక్షణ సమావేశంలో తాహసీల్దార్ నరేందర్**

**ఇటిక్యాల ఆగష్టు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో ఓటరు జాబితాలో తప్పులు లేకుండా బిఎల్వోలు చూసుకోవాలని తాహసిల్దార్ నరేందర్ ఆదేశించారు. బుధవారం ఓటర్ జాబితా ఇంటింటి సర్వే పై బి ఎల్ఓ లకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ నరేందర్ బిఎల్ఓలతో మాట్లాడుతూ బిఎల్వోలు ఇంటింటి సర్వే పక్కాడ్బందిగా చేపట్టాలని ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడాలని అలాగే ఓటర్ కు సంబంధించి వారి ఫోట్ ఈ కుటుంబాలలోని ఓటర్లందని ఒకే బూతులో ఉండేలా చూడాలని చనిపోయిన వారు ఉంటె డెత్ సర్టిఫికెట్ ఆధారంగా ఆ కుటుంబం ఆ సుమతితో తొలగించాలన్నారు. అదేవిధంగా 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు గుర్తించి వారికి కొత్తగా ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. అలాగే ఓటర్ జాబితాలో మార్పులు చేర్పుల వంటి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు భీమ్ సెన్ రావు, శంషీర్, జూనియర్ అసిస్టెంట్లు ఆలీ భాష, శోభ, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## గోడ కూలి చిన్నారి మృతి తల్లికి తీవ్ర గాయాలు

**అయిజ ఆగష్టు 21 ప్రభాతవార్త :** పట్టణంలోని ఉప్పల్ దొడ్డిపేట కాలనీలో మంగళవారం రాత్రి గుడిసె పక్క గోడ కూలిన ఘటనలో చిన్నారి శ్రీకృతి 8 సంవత్సరాలు మృతి చెందిన సంఘటన జరిగింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన సాకలి నరసింహులు భార్య ముగ్గరు పిల్లలతో తన సొంత గుడిసెలో నిద్రిస్తుండగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి రాత్రి సుమారు 10 గంట సమయంలో గోడ కూలడంతో అక్కడే నిద్రిస్తున్న కుటుంబ సభ్యులపై పడిందని ఇందులో గోడ పక్కకు నిద్రిస్తున్న చిన్నారి శ్రీకృతి కి, తల్లికి తీవ్ర గాయాలయ్యాయని దీంతో చిన్నారని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిందని వారు తెలిపారు. రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబంతో గుడిసె లోని నివాసముంటు జీవనం కొనసాగిస్తున్న నరసింహులుకు ఇద్దరు కుమారులు ఒక కుతురు ఉండగా ఈ ప్రమాదంలో కూతురు మృతి చెందగా భార్యకు తీవ్ర గాయాలు అవడంతో కుటుంబంలో తీవ్ర విషదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై విజయభాస్కర్ పరిశీలించి వివరాలు సేకరించారు.

### బాధిత కుటుంబానికి
## చెక్కును అందించిన జిల్లా ఎస్పీ

**ఇటిక్యాల ఆగష్టు 21 ప్రభాతవార్త :** ఇటిక్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రసాద్ విధులు నిర్వహిస్తూ ఈ ఏడాది జనవరిలో అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన భార్యకు బుధవారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు కార్పస్ ఫండ్ క్రింద 49 వేల 8 వందల రూపాయల చెక్ ను, అలాగే వితంతు పెన్షన్ క్రింద 10, వేల రూపాయాల చెక్ ను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా పై వివరాలను తెలుసుకోని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలి కార్యాలయ ఏఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ.ఓ సతీష్. హెడ్ కానిస్టేబుల్ భార్య రాజేశ్వరి పాల్గొన్నారు.

# మహిళా శక్తి పథకం లక్ష్యాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**గద్వాల ప్రతినిధి ఆగష్టు 21, ప్రభాతవార్త:** మహిళా శక్తి పథకం లక్ష్యాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శక్తి పనుల పురోగతి పై బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ, మహిళా శక్తి పథకం క్రింద జిల్లాలోని అన్ని మండలాల్లో కార్యచరణ ప్రకారం లక్ష్యాలను సాధించేలా అధికరుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. ముఖ్యంగా మైక్రో ఎంటర్ ప్రైజెస్,స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ యూనిట్లు, బ్యాక్‌యార్డు ఫౌల్ట్రీ, ఫౌల్ట్రీ మదర్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్క్ పార్లర్లు, తదితర విభాగాలలో నెల వారీగా యూనిట్ల గుర్తింపు, స్థాపన, టార్గెట్లు, ప్రగతి పై మండలం వారీగా అధికారుల నుంచి వివాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకం ఎన్ని యూనిట్లు గుర్తించబడ్డాయి, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ పూర్తి చేసారు, ఇంకా పూర్తి చేయావలసిన పనులు ఏవీ అన్న విషయాలను అడిగి, వీటి అమలులో ఉండవలసిన జాగ్రత్తలను సూచించారు.అన్ని మండలాల్లో లక్ష్యాలకు అనుగుణంగా మహిళా శక్తీ పథకాల అమలుకు సంబంధించి యూనిట్ల ఏర్పాటు, బ్యాంకు రుణాల సమీకరణ, నెలవారీ ప్రణాళిక సిద్దం చేయాలనీ, మండలం వారీగా సాధించిన పురోగతి, అన్ని వివరాలు ఖచ్చితంగా ఉండాలని అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనను సాధించడంలో ఏపీఎంలు, డీపీఎంలు పూర్తి బాధ్యతతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. అమలు విషయంలో ఏ విధమైన లోపం లేకుండా, సమర్ధవంతంగా పని చేయాలని, తద్వారా మహిళల అభ్యున్న తికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ నర్సింగ రావు, ఎల్‌డిఎం అయ్యపు రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ నరసింహులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు విలాస్ రావు, రామ్మూర్తి, ఏపీఎంలు, డిపిఎంలు, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

# డీసీసీబీ చైర్మన్‌గా మామిళ్లపల్లి ?

**మొదటి పేజీ తరువాయి భాగం..**
చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనారోగ్యం కారణంతా నిజాంపాషా చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికీ 15మంది సభ్యుల్లో నలుగురు మినహా మిగతా వారందరూ బీఆర్ఎస్ పార్టీ వారే ఉన్నా..అధికారంలో కాంగ్రెస్ రావడం చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లనున్నట్లు తెలుస్తున్నది. దాదాపు డైరెక్టర్లు అందరూ కాంగ్రెస్‌కు మద్దతు తెలుపనున్నట్లు తెలుస్తున్నది. చైర్మన్ పదవి కోసం మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మంజులారెడ్డి, కోరమోని వెంకటయ్య ముగ్గరు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ఇటీవల మారిన పరిణామాల దృష్ట్యా మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి మంత్రి జూపల్లి మద్దతు కూడా తోడు కావడం మరింత బలం పెరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులు కూడా ఆయనకే ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. బుధవారం మామిళ్లపల్లి విష్ణువర్ధన్ డైరెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం. దీంతో మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఎన్నిక ఇక లాంఛనమే. అయితే వైస్ చైర్మన్ పదవి కోరమోని వెంకటయ్యకు కట్టబెట్టేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఎంపీ మల్లురవి నాయకత్వంలో మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి గత 20ఏండ్లుగా కొనసాగుతున్నారు. కొల్లాపూర్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైనా కార్యకర్తలకు, తనను నమ్మిన వారికి అండగా ఉంటూ కేడర్‌ను కాపాడుకుంటూ వస్తున్నారు. కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీలో సభ్యుడిగా పని చేశాడు.

**15మంది డైరెక్టర్లు..**
ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొత్తం 15మంది డీసీసీబీ డైరెక్టర్లు ఉన్నారు. వారంతా కలిసి చేయి ఎత్తే విధానంలో చైర్మన్‌ను ఎన్నుకుంటారు.

**షెడ్యుల్ ఇలా..**
- ఈనెల 23న ఎన్నిక ప్రక్రియ ప్రారంభమై అదే రోజు ముగుస్తుంది. ఫలితాలను కూడా అదే రోజు ప్రకటిస్తారు.
- ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు.
- 11.30గంటల వరకు నామినేషన్ల పరిశీలన
- మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ
- 2.30గంటలకు అభ్యర్థుల తుది జాబితాను వెల్లడిస్తారు.
- 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ఉంటుంది.
- సాయంత్రం 5.30గంటలకు ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాల ప్రకటన

| డైరెక్టర్ | పీఏసీఎస్ |
|---|---|
| 1.చిట్యాల నిజాంపాషా | మక్తల్ |
| 2.కోరమోని వెంకటయ్య | మహబూబ్‌నగర్ |
| 3.కే మంజులారెడ్డి | మేకగూడ |
| 4.గంప వెంకటేశ్ | ఆమన్‌గల్ |
| 5.జక్కా రఘునందన్‌రెడ్డి | గొరిట |
| 6.తూం భీంరెడ్డి | కోస్గి |
| 7.కే నర్సింహారెడ్డి | నారాయణపేట |
| 8.మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి | పాన్‌గల్ |
| 9.కొట్టం వంశీధర్‌రెడ్డి | కొత్తకోట |
| 10.దామోని బక్కన్న యాదవ్ | షాద్‌నగర్ |
| 11.ఈర్లదిన్నె రంగారెడ్డి | పుటాన్‌దొడ్డి |
| 12.సత్తు భూపాల్‌రెడ్డి | ఉప్పునుంతల |
| 13.కుర్వశాలి లక్ష్మీనారాయణ | వెంకటాయపల్లి |
| 14.పోలీస్ నర్సింహులు | కోడూరు |
| 15.ముడావత్ చంద్రానాయక్ | అయోధ్యనగర్ |

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి**

**ఉప్పునుంతల,ఆగష్టు 21 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల వరకు రుణమాఫీని వర్తింపజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఇంకా ఎక్కడైనా మిగిలిపోయిన రైతులు ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే వారికి రుణమాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కేవలం 10మాసాల్లో ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వ పాలనలో రేషన్‌కార్డులు మంజూరు కాక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డ సంగతిని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం లక్ష రుణమాఫీ ప్రకటించి హామీని తుంగలో తొక్కి రైతుల నెత్తిన వడ్డీ భారం మోపిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఎన్నో సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులకు కంటగింపుగా మారిందని దుయ్యబట్టారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకులు మహిళాగ్రహనికి గురికాక తప్పదని అన్నారు. నాటి కెసిఆర్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలో నేడు కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వ పాఠశాలలన్ని బాగు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీలు,పదోన్నతులను విజయవంతంగా పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీను, ఉమామహేశ్వర దేవస్థానం కమిటి మెంబర్ లక్ష్మయ్య, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మేకల రాంచంద్రయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, రతన్‌సింగ్, వెంకటయ్య, సాలయ్య పాల్గొన్నారు.

# ఇటిక్యాల రైల్వే అండర్ బ్రిడ్జిలో ఆగిన వరద నీరు..

**ఇబ్బందుల్లో ద్విచక్ర వాహనదారులు**

**ఇటిక్యాల ఆగష్టు21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సోమవారం మంగళవారం కురిసిన వర్షాలకు ఇటిక్యాల రైల్వే స్టేషన్ సమీపంలో గల ఓవర్ బ్రిడ్జిలో వరద నీరు చేరి ఉండటంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. బ్రిడ్జి కింద ఆగి ఉన్న వరద నీటిలో ద్విచక్ర వాహనాలు అలాగే వెళితే సైలెన్సర్ లో వరద నీరు చేరుతుందని బండి ఆగిపోతే ఆ తర్వాత వాహనాలు నడిపేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని యజమానులు గ్రహించి చేసేదేమీ లేక అటు ఇటు వైపు వెళ్లే ద్విచక్ర వాహనదారులు రైలు పట్టాల పైనుండి కొంతమందితో కలిసి వాహనాలను నెట్టుకుంటూ రెండు రోజులుగా ప్రయాణిస్తున్నారు. కానీ అకస్మాత్తుగా ఎక్స్‌ప్రెస్ రైలు గూడ్స్ వంటి ఆ సమయంలో ప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదు అయితే బ్రిడ్జి ద్వారా వరద నీరు బయటకు వెళ్లడానికి ఎడమవైపు కాలువ తవ్విన కాలువ కు పూడికి అడ్డు ఉండటంతో వరద నీరు పూర్తిగా వెళ్లకపోవడంతో బుధవారం ఉదయం పూడిక తీత పనులు చేపట్టినట్లు తర్వాత కొంతమేర వరద నీరు బయటకు వెళ్లినట్లు ప్రయాణికులు వాపోతున్నారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలోని రైల్వే బ్రిడ్జి కింద వరదనీటిలో టిప్పర్ ప్రయాణించడంతో టిప్పర్ ఆగిపోగా గంట తార్వాత వాహనం బయటకు వెళ్లినట్లు తెలిసింది. అలాగే మరో 4 రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించడంతో వర్షాలు కురుస్తే ఈ రైల్వే అండర్ బ్రిడ్జిలో వరద నీరు చేరిపోయే అవకాశం ఉండటంతో వరద నీటి చేరిపెయే అవకాశం ఉండటంతో వరద నీటిని కాల్వ ద్వారా పూర్తిస్థాయిలో బయటకు పంపి ప్రయాణికులకు రావాణా సౌకర్యాం కల్పించేలా రైల్వే అధికారులు. చూడాలని ప్రయాణికులు వాపోతున్నారు..


రైల్వే అండర్ బ్రిడ్జి కింద వరద నీటిలోనే ఇబ్బందులు పడుతున్న ద్విచక్ర వాహనదారులు

# బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

**మల్దకల్ ఆగష్టు 12 ప్రభాతవార్త :** మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 2017 నుండి ఈ సంవత్సరం 2024 జులై 31 వరకు దాదాపు ఏడు సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా పదవీకాలం పూర్తి చేసుకుని బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బుధవారం ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన జి. కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడు సంవత్సరాలలో కళాశాల అభివృద్ధి కోరకు ప్రిన్సిపాల్ రమేష లింగం చేసిన సేవలను కొనియాడారు. రమేష్ లింగం నుండి వృత్తి పట్ల నిబద్ధత సమయపాలన క్రమశిక్షణను నేర్చుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా కళాశాల అభివృద్ధి కోసం ఆయన ప్రభుత్వం నుండి 12:30 లక్షల రూపాయల శాంక్షన్ చేయించి కళాశాలకు రంగులు వేయించడం, రూఫ్ పునరుద్ధరించడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రేరణ తరగతులు వీలైనప్పుడల్లా చెప్తూ వారిని భవిష్యత్తులో ఉన్నత రంగాల్లో స్థిరపడేటట్లు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అధ్యాపకులకు, జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యాలోని సభ్యులందరికీ వృత్తి పట్ల సహాయ సహకారాలు అందించడం జరిగిందని. వక్తలు కొనియారు ఈ కార్యక్రమంలో రమేష్ లింగంకు ధన్యవాదములు తెలియజేస్తూ ఆయన భవిష్యత్తులో ఇంకా అత్యున్నత శిఖరాలు అధిరోహిం చాలని అదేవిధంగా నిండు ఆయుష్ ఆరోగ్యాలతో ప్రణమిల్లాలని కోరడం జరిగింది. విద్యార్థులు కూడా ఆయనను ఘనంగా సన్మానించి మల్దకల్ తిమ్మప్ప స్వామి చిత్రపటంతో బహుకరించారు అదేవిధంగా కళాశాల నుండి గులాబీ రంగు పూల రహదారి వేస కళాశాల నుండి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల నుండి బదిలీ పై వెళ్లిన అధ్యాపకేతిర సిబ్బంది పర్వీనా సుల్తానా, సూర్య బాబును కూడా సన్మానించారు. అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్, నరసింహులు, భాగ్యలక్ష్మి, గోవర్ధన్ శెట్టి, దేవసేనా రెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది హనుమంతు , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా వచ్చిన అధ్యాపకేతర సిబ్బందిని శాలువాలతో ఆహ్వానించారు.

# రైతు రుణమాఫీపై కలెక్టర్‌ను కలిసిన ఎండి జబ్బార్

**వీపనగండ్ల ఆగష్టు 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏదైతే ప్రకటించిందో అది రైతులకు అందరికీ న్యాయం జరగడం లేదని సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. రైతు రుణమాఫీ పై వనపర్తి జిల్లా కలెక్టర్ కు మెమొరండం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు జిల్లాలో రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొంతమందికే రుణమాఫీ అయిందని అందులో లక్ష రూపాయల రుణమాఫీలో వీపనగండ్ల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఇంకా కాలేదని ఆయన కలెక్టర్ కు తెలియజేశారు.సాంకేతిక కారణాల రీత్యా రైతులకు రుణమాఫీ కాలేదని తక్షణమే రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే జీఓ సెంబర్ 567 తీసుకువచ్చి రెండు లక్షల రుణమాఫీని ప్రకటించిందో అందులో 42 శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు. ఇంకా మిగతా రైతాంగానికి 2 లక్షల వరకు రుణమాఫీ జరగవలసి ఉన్నదని ఆయన తెలిపారు. అయితే జీఓ నెంబర్ 567 ను సవరించి మొత్తం బ్యాంకులలో ఉన్న రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన మెమొరండంలో కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ ప్రస్తుతం రెండు లక్షల రుణమాఫీ వల్ల రైతులు సంతృప్తికరంగా లేరని ప్రతి రైతుకు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేసినప్పుడే రైతులు రుణ విముక్తులు అవుతారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. తక్షణమే బ్యాంకులలో వ్యవసాయ రుణాలు ఇచ్చిన రైతుల అప్పులను మొత్తం కూడా మాఫీ చేయాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేశారు.


కలెక్టర్‌కు మెమొరండం ఇస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి

### షూ అందజేయాలనే
## ఆలోచన ఇక్కడినుంచి పుట్టింది

**మొదటి పేజీ తరువాయి భాగం..**
చేస్తానన్నారు. జడ్చర్ల మండలంలోని కొండేడు, నెక్కొండ, లింగంపేట, కోడ్గల్ గ్రామాలలో చెక్ డ్యాం నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్ రాజ్ మంత్రి సీతక్కను కోరడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో తనమిత్రుల సహకారం, పరిశ్రమల వారితో మాట్లాడి మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తానని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీతో మాట్లాడి పాఠశాలలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**ఉప్పునుంతల,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు పుణ్య స్నానాలను ఆచరించి భక్తి శ్రద్ధలతో బోనాలను ఎత్తుకుని డప్పు చప్పుళ్లతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరారు. గ్రామ చివరన ఉన్న పోచమ్మ ఆలయానికి చేరుకుని బోనాలను, నైవేద్యాలను సమర్పించి తమమొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం కోళ్లను,పొటేళ్లను అమ్మవారికి బలిచ్చి మొక్కులు తీర్చుకుని బంధు మిత్రులతో విందును ఏర్పాటు చేశారు. బోనాలను వీక్షించడానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీకృష్ణ జన్మాష్టమి
## వేడుకలకు రాజ్యసభ సభ్యుడికి ఆహ్వానం

**కొత్తకోట ఆగష్టు 21 ప్రభాతవార్త :** కొత్తకోట మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా అత్యంత వైభవంగా నిర్వహించబోయే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు శాలువా బొకెతో సన్మానించి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా ఆలయ విశిష్టత గురించి ఆయనకు వివరించారు. వెంటనే స్పందించిన రాజ్యసభ సభ్యులు నేను కచ్చితంగా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతు యాదవ్, పెంటన్న యాదవ్, రాముల్ యాదవ్, సాయి యాదవ్, బాలకొండ యాదవ్, శంకర్ యాదవ్, లక్ష్మయ్య యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం

**ఉట్కూర్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అవుసలోనిపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పి. చంద్రశేఖర్‌రెడ్డి బదిలలీపై వెళ్లడంతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు రాజకీయ నాయకుల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాఠశాల హెచ్‌ఎం అరుణ, ఉపాధ్యాయులు భాస్కర్, ఖాసిం, స్వరూప అలాగే బదిలీపై వెళ్లిన ఎఎన్‌ఎం గోవిందమ్మను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు,గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో మహిళా మృతి

**పెబ్బేరు ఆగష్టు 21 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని కొత్తసుగురు గ్రామానికి చెందిన గొల్ల ముంత సువర్ణ (39) బుధవారం ఉదయం గొర్రె పిల్లలను ఇప్పడానికి పోయి కరెంట్ షాక్ తాకి మృతి చెందింది వివరాల ప్రకారం స్తంభం నుంచి కరెంటు వైర్ ఇనుపరాడుకు చుట్టి ఇంట్లోకి కనెక్షన్ ఇచ్చారు. దాని వలన కరెంట్ షాక్‌తో కిందపడి మృతి చెందిందని భర్త రాజు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని విచారణ చేస్తున్నమని పెబ్బేరు ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

## సీనియర్ సిటిజన్లకు సన్మానం

**మక్తల్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** నేషనల్ సిటిజన్స్ డేను పురస్కరించుకుని గురువారం మక్తల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. స్థానిక సత్యసాయి మందిరంలో 70 సంవత్సరాలు పైబడిన సిద్దిరాములు, వెంకట్‌రెడ్డి, తులసప్ప, వాస్తు కృష్ణయ్య, కిష్టయ్యగౌడ్‌లను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బి.గోపాలం, భాస్కర్, సూర్యప్రకాష్, సయ్యద్ మౌలానా, మల్లికార్జున్, జగదీష్, 20 మందది సభ్యులు పాల్గొన్నారు. భవనం కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి పెన్షనర్స్ సంఘానికి 300ల గజాల స్థలం కేటాయించాలని, సొంత భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

## సీజనల్ వ్యాధులబారి నుంచి కాపాడాలి

**- పారిశుధ్య చర్యలు, ఫాగింగ్ చేపట్టాలి.. - కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడాలని, పెద్ద ఎత్తున వార్డుల్లో ఫాగింగ్,పారిశుధ్య చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ కలక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని బీకే రెడ్డి కాలనీ,మర్లు, క్రిస్టియన్‌పల్లి, పాల్‌సాబ్ గుట్ట తదితర వార్డుల్లో ఆమె పర్యటించారు. ప్రజలు దోమల బారి నుంచి పడకుండా కాపాడాలని సూచించారు. ఫాగింగ్ ఏమేరకు చేపడుతున్నారని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఎన్ని ఫాగింగ్ మిషన్లు ఉన్నాయి, ఎన్ని పని చేస్తున్నాయని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ లాంటి వ్యాధుల బారి నుంచి కాపాడాలని నిత్యం ఫాగింగ్ చేయట్టాలని ఆదేశించారు. ఫాగింగ్ మిషన్లు తక్కువ ఉంటే వెంటనే తెప్పించాలని ఆదేశించారు. అన్ని ఫాగింగ్ మిషన్లు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవించాలి



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి

**బిజినపల్లి,ఆగష్టు 21 ప్రభాతవార్త :** సమాజంలో వయో వృద్ధులకు సముచితస్థానం కల్పించి, గౌరవించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీ సబితా అన్నారు. మండల కేంద్రంలోని లూర్దు నగర్ కాలనీలోని ప్రశాంతనిలయం వృద్ధాశ్రమాన్ని బుధవారం జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సబితా వృద్ధాశ్రమంలో ఉన్న వయో వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రశాంత నిలయంలో వారికి కల్పిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకుని, ప్రత్యక్షంగా నివాసం ఉంటున్న గదులను వారి వంట గదులను స్టోర్‌రూమ్ డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. వృద్ధాశ్రమంలోని పరిసరాలను కలియదిరిగి వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను, ఆహార మెనూను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు కావాల్సిన వైద్య సదుపాయాలను అందించాలని సంబంధిత వైద్య సిబ్బందికి ఆదేశించారు. వయో వృద్ధులు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ తరపున పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరాములు, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు బాబు పియర్స్ మధుసూదన్‌రావు, పూర్ణిమ సంస్థ సిబ్బంది దేవిక కేశవరెడ్డి, రాజు, బాలరాజ్ పాల్గొన్నారు.

## జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపిక



**మహబూబ్‌నగర్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** నేడు స్థానిక స్టేడియం మైదానంలో గల ఇండోర్ స్టేడియం మైదానంలో మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ బాల బాలికల జట్లకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు సుమారు 75 మంది బాల బాలికలు హాజరైనట్లు మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి నసరుల్లా హైదర్ తెలిపారు. ఈ జట్లకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25వ తేదీలో మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో జరిగే ఐదవ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ అండర్ 16 బాల బాలికల చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు మక్సోద్దిన్ జాకీర్ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా జట్టుకు ఎంపిక సంఘం మీరు కాలేదలి మహ్మద్ ఇలియాస్, సుభాన్ సమక్షంలో ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లా బాల బాలికలు జట్లకు ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్‌బాల్ కోచ్ మహ్మద్ ఖలీల్, ఫారుఖ్ ముఖరం, మహ్మద్ షోయబ్ పాల్గొన్నారు.

## చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి జయంతి వేడుకలు

**ఆసుపత్రికి ఫ్యాన్ల వితరణ**

**నారాయణపేట టౌన్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి జయంతి సందర్భంగా నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పుర కౌన్సిలర్ ఎండి సలీం బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ చిల్డ్రన్స్ ఆసుపత్రిలో ఐదు ఫ్యాన్లను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లికార్జున్, డా. రాకింసన్‌లకు అందజేశారు. ఆసుపత్రి ఆవరణలో ఫ్యాన్లు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులబంధువులకు ఇబ్బంది కలగడంతో కుంభం శివకుమార్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని సేవాభావంతో ఆసుపత్రికి ఉచితంగా ఫ్యాన్లను అందజేశారు. తమ తండ్రి జన్మదినం సందర్భంగా ఆసుపత్రికి ఫ్యాన్లను అందజేసిన పట్టణ అధ్యక్షున్ని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డిలు అభినందించారు.

## శ్రీశైలం నిర్వాసిత కాంట్రాక్టు ఉద్యోగి

## నరసింహనాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం..

**గద్వాల , ఆగష్టు 21, ప్రభాతవార్త:** శ్రీశైలం నిర్వాసిత కాంట్రాక్టు ఉద్యోగి నర్సింహులు నాయుడు శుక్రవారం రోజున హఠాత్ మరణం చెందడం జరిగింది. ఆయన కుటుంబానికి భీమా సర్కిల్ ఉద్యోగులు 37 వేల నగదును బుధవారం అందించారు.టిఎస్‌జీ జిల్లా నాయకులు కొండేరు ఖాజా పాషా, డివిజన్ నాయకులు కలిసి బుధవారం 37 వేల నగదును అందించారు. ఇతను శ్రీశైలం ముంపు గ్రామం నిర్వహిస్తున్న నిర్వాసితుడు, ,చాలి. చాలని వేతనంతో నెటుకొని వస్తున్నాడు. మా యొక్క డివిజన్ ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 5 నందు విధులు నిర్వహిస్తున్నాడు అని ఖాజా పాషా తెలిపారు. కావున ఇతనికి ఆర్థికంగా లేదు కాబట్టి యూనిట్ ఉద్యోగులందరు కలిసి దశ, దినకర్మ లకు సహాయం చేశారు అన్నారు .ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 5 ఈఈ కేశవరావు, డి ఈ లు కిరణ్కుమార్, ఎల్ల స్వామి, ఎఈలు విజయభాస్కర్ రెడ్డి,కిషోర్, సూపెరడెంట్ విమలా దేవి, టీఎస్జీఓ యూనియన్ జిల్లా నాయకుడు ఆర్ ఖాజా పాషా బుధవారం పెంచికల పాడు గ్రామానికి వెళ్లి నగదును అందించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**రాజాపూర్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండలంలోని ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని కుత్నేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బోడగుట్టతండాలో బుధవారం 120 మీటర్ల సిసి రోడ్డును తన సొంత ఖర్చులతో పనులను బిఆర్‌ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి మాజీసర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సేవ్యానాయక్ మాట్లాడుతూ ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని గ్రామ పంచాయతీలకు సరిపడా నిధులు లేనందున తండాలో సిసి రోడ్డు లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను సర్పంచ్ సేవ్యానాయక్ అభిమన్యురెడ్డి దృష్టికి తీసుకురావ డంతో వెంటనే స్పందించిన ఆయన ప్రజల ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశంతో ప్రజాసౌకర్యం కోసం తన సొంత డబ్బులతో సిసి రోడ్డు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు నిత్యం అండగా ఉంటున్న అభిన్యురెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌సేవ్యానాయక్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అభిమన్య యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణగౌడ్, తిర్మలాపూర్ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, యూత్ వింగ్ మండల అధ్యకక్షులు బంగారి వెంకటేష్, వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాతమొల్గర జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించిన ఏఎంఓ..

**భూత్పూర్,ఆగష్టు 21,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని పాతమొల్గర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా అకాడెమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాసులు సందర్శించారు.పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న అభ్యసన ప్రక్రియను ఏఎంఓ దుంకుడు శ్రీనివాసులు పరిశీలించారు.ఏఎంఓ విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించారు. విద్యార్థులు అభ్యసిస్తున్న న్యాస్ పరీక్ష విధానాన్ని ఏఎంఓ దుంకుడు శ్రీనివాసులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విద్యావతమ్మ,సీఆర్‌పీ ఇక్రమ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**చిన్నంబావి,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. బుధవారం చిన్నంబావి మండలంలో పర్యటించారు. పెద్దమారు ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల నుంచి మంజూరైన పనులను పరిశీలించారు. పనులు త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మన ఊరు మనబడి కింద మంజూరైన మధ్యలో ఆగిపోయిన పనులను పరిశీలించారు. పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపిడిఓను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు లెక్కలు ఇచ్చి పరిష్కరించాల్సిందిగా సూచించారు. తరగతిలో బాగా సమాధానాలు ఇచ్చిన విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, చిన్నంబావి ఎంపిడిఓ రమణరావు, తహసిల్దార్ ఇక్బాల్, ఎఈలు పాల్గొన్నారు.

# 16వ ప్యాకేజీ భీమా కాల్వను పరిశీలించిన కలెక్టర్



వ్యవసాయ పొలంలో క్రాప్ బుకింగ్ సందర్భంగా రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

**వీపనగండ్ల ఆగష్టు 21 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థులు భోజనం చేసేటందుకన్న ముందుగా విద్యార్థులకు వంట చేసినటువంటి భోజనాన్ని భోంచేసిన తర్వాతనే విద్యార్థులకు పెట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉపాధ్యాయులకు తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అవి పరిష్కారానికి కృషి చేయడం కోసం తమ దృషికి తీసుకురావాలని విద్యార్థినిలకు ఇబ్బంది కలిగించే విధంగా భోజనాలు, పాఠశాల పరిసర ప్రాంతాలలో సమస్యలు ఉండకుండా చూడాలని ఆయన కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులను కోరారు అదేవిధంగా 16వ ప్యాకేజీ భీమా కాలువ మంగళవారం అర్ధరాత్రి వచ్చిన భారీ వర్షానికి కాలువ గండిపడగా దాన్ని అధికారులు తక్షణమే పూర్చి ఆయకట్టుకు సాగునీరు వెళ్లే విధంగా ప్రయత్నం చేసిన పనిని ఆయన పరిశీలించారు. బుధవారం నాడు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీపనగండ్ల మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని కల్వరాళ్ల గ్రామ సమీపంలో రంగసముద్రం నుండి భీమా 16వ ప్యాకేజీ కాలువ ద్వారా సోమవారం కురిసిన భారీ వర్షానికి గండిపడి తెగిపోవడం జరిగింది. అయితే దాన్ని అధికారులు వెంటనే మరమ్మత్తులు చేసి సాగునీటిని ఆయకట్టు రైతులకు పోయే విధంగా చేశారు. కాల్వకు గండి పడిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించి రైతులతో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కల్వరాళ్ల వీపనగండ్ల శివారులో క్రాప్ బుకింగ్ పంటల సాగు విధానాన్ని రైతులతో వ్యవసాయ అధికారులతో ఆయన పంట పొలాలను పరిశీలించారు. పంటల సాగు విధానంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అటు తర్వాత మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలకి వెళ్లి పాఠశాలలో ఉన్న సమస్యలను ఎస్ఓ అరుణను అడిగి తెలుసుకున్నారు. వంట గదులు, పాఠశాలలో త్రాగునీరు సమస్య చుట్టుపక్కల పరిసరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక విద్యార్థినులకు భోజనం సమయంలో ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల కస్తూర్బా పాఠశాలను సందర్శించిన మంత్రి 20 లక్షలు వివిధ పనుల కోసం కేటాయించినట్లు కస్తూర్బా ఎస్ఓ అరుణ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే ఆ పనులకు ప్రొసిడింగ్ ఇంతవరకు ఇవ్వలేదని ఆయనతో చెప్పగా దానికి కలెక్టర్ స్పందించి సంబంధిత ఏఈ ని త్వరగా దాన్ని ఎస్టిమేషన్ వేసి పనులు ప్రారంభించాలని ఆయన ఫోన్ ద్వారా ఆయనకు తెలియజేశారు. ఏమైనా అదనపు గదుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం జడ్పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో మధ్యాహ్నం భోజనం చేశారు. భోజనం రుచికరంగా ఉన్నదని ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు భోజనాన్ని వడ్డించేటప్పుడు అంతకన్నా ముందే ఉపాధ్యాయులు భోజనాన్ని తిన్న తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఎందుకంటే విద్యార్థులకు వడ్డించినటువంటి భోజనం రుచికరంగా లేకపోతే దాన్ని వడ్డించవద్దని ఆయన సూచించారు. అదేవిధంగా పాఠశాల రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులకు సూచనలు చేవారు అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాలలో ఆ చుట్టుపక్కల పరిశుభ్రత లేదని ఆయనకు సూచించడంతో ఆయన కాలనీ పాఠశాలను సందర్శించి డ్రైనేజీ, పెంటకుప్పల సమస్య వెంటనే పరిష్కరించాలని వీపనగండ్ల స్పెషలాధికారికి ఈ పాఠశాల ఆవరణలో ఉన్న పెంటకుప్పలను తీయించాలని పరిశుభ్రతగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి ఆయన ఆదేశించారు తెలియజేయాలని ఆయన ఎంపీడీఓకు సూచించారు. పాఠశాల పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని ఆయన అధికారులకు ఉపాధ్యాయులకు తెలిపారు. అదేవిధంగా ఆయనతోపాటు ఏ.డి.ఏ చంద్రశేఖర్ ఎంపీడీఓ శ్రీనివాసరావు ఇన్చార్జి తహశీల్దార్ కృష్ణమూర్తి వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడు రజిత జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ బాలికల ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవి ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయుడు శరత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్నచింతకుంట,ఆగష్టు 21 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయనముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని వాటిలో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ, జీరో విద్యుత్ బిల్లు అమలు చేశామని, అదేవిధంగా రూ. 500లకే సిలిండర్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పుచేసి అప్పుల రాష్ట్రంగా మార్చిందని అలాంటి రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష బిఆర్ఎస్ రైతులను తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుందని అలాంటిప్రచారం రైతులు ఎవరు నమ్మవద్దని కోరారు. రెండులక్షల రుణమాఫీ కాని రైతులు అధైర్యపడవద్దని రైతుల వద్ద ఉన్న ఆధార్ కార్డు లేదా పట్టా పాస్ పుస్తకాలలోని సాంకేతిక తప్పులను సరి చేసేందుకు మండల స్థాయిలో నోడల్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుందని ఆ తప్పులను సరిచేసి రుణమాఫీ అయ్యేలా చూస్తారని ఆయన తెలిపారు.అనంతరం 113 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో పురుషుల విభాగంలో 500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన క్రీడాకారుడు నవీన్‌ను ఎమ్మెల్యే జిఎంఆర్ సన్మానించారు. కార్యక్రమంలో విండో చైర్మన్లు సురేందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వెంకటేష్, మాజీ కో ఆప్షన్ మహామూద్, నేతలు వట్టెం శివకుమార్, ప్రదీప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, ప్రతాప్, ఆయా గ్రామాల పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి...



క్రాప్ బుకింగ్ పై రైతులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పాన్‌గల్ ఆగష్టు 21 ప్రభాతవార్త :** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని హర్జనవాడ ప్రాథమిక పాఠశాలలోని పనులను పర్యవేక్షించారు. అంతకుముందు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కాంపౌండ్ వాల్ కు ఫెన్సింగ్, తాగు నీటి బోర్ వెల్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పి.యం కింద నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఫీవర్ సర్వే పెంచాలని మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను ఆదిలోనే అరికట్టేందుకు ఆసుపత్రికి జ్వరం లక్షణాలతో వచ్చిన ప్రతి ఒక్క వ్యక్తికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని డాక్టర్ చంద్రశేఖర్ కు ఆదేశించారు. ల్యాబ్ తో పాటు మందుల స్టాక్ రిజిస్టర్ లు, ఈ.డి.డి రిజిస్టరు పరిశీలించారు. రిజిస్టరు సరిగా పెట్టడం లేదని వాపోయారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై రూపొందించిన చేతి కరపత్రం ప్రతి ఇంటికి వచ్చి అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.

**క్రాప్ బుకింగ్ లు ఆన్లైన్ లో నమోదు చేయాలి**

అనంతరం మండలంలోని బండ పల్లి గ్రామ సమీపంలో క్రాప్ బుకింగ్ చేస్తున్న ఏఈఓ కలెక్టర్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో క్రాప్ బుకింగ్ చేసి ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. మండల పరిధిలోని బండపల్లి శివారులోని నరసింహ, యాలాల మల్లమ్మ పొలాలను వ్యవసాయ విస్తీర్ణధికారులు క్రాప్ బుకింగ్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలు క్రాప్ బుకింగ్ చేశారు, ఆన్లైన్ లో ఎంత వరకు నమోదు చేశారు అని ఏఈఓ ను ప్రశ్నించారు. గత సీజన్ లో ఏ పంట ఎంత విస్తీర్ణంలో చేశారు? ఇప్పటి వరకు ఎంత క్రాప్ వేశారు అని అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఏఈఓ ను గుర్తు పడతావ, ఎప్పుడెప్పుడు వస్తుంది, పంట సలహాలు ఇస్తుందా అని నరసింహ దగ్గర ఆరా తీశారు. రైతులకు అందుబాటులో ఉండి లాభసాటి వ్యవసాయం, మెళుకువలు నేర్పించాలని ఏఈఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీఓ గోవిందరావు ఇప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్ కస్తూర్బా విద్యాలయం ప్రత్యేక అధికారిణి హేమలత ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లమ్మ కుంట రిజర్వాయర్‌ను ప్రభుత్వం పూర్తిచేసింది

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకులకు హామీ...**



ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అలంపూర్ కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల ఆగష్టు 21 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం లోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద మల్లమ్మ కుంట రిజర్వాయర్ ను త్వరలోనే ప్రభుత్వం పూర్తి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అలంపూర్ కాంగ్రెస్ నాయకులకు హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంతప్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ తనగల సీతారాంరెడ్డి జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బింగి దొడ్డి దొడ్డప్ప, దేవేందర్, నీలి శ్రీనివాసులు తదితరులు ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తెస్తూ మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రిని కోరగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి సంపత్ కుమార్ నేతృత్వంలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి అవుతాయని ముఖ్యమంత్రి నాయకులకు హామీ ఇచ్చారు.

# విద్య, వైద్యానికి పూర్తి సహకారం..

**ముస్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**

**సుశ్రుత ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద గుండె సంబంధిత వైద్య సేవలు ప్రారంభం**



వైద్య సేవలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 21 ప్రభాతవార్త :** రాజకీయాలతో సంబంధం లేకుండా విద్య,వైద్యానికి తన పూర్తి సహకారం అందిస్తానని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ స్పష్టం చేశారు. న్యూటౌన్‌లోని సుశ్రుత ఆసుపత్రిలో గుండెకు సంబందించిన శస్త్ర చికిత్సలు రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను గుండె జబ్బుల నుండి తప్పించడానికి ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం అందించాలనే ఆలోచన రావడం శుభపరిణామమన్నారు. గతంలో గుండె సమస్యలు అంటేనే హైద్రాబాద్ గుర్తొచ్చేదని హైద్రాబాద్ వెళ్లే పని లేకుండా మన మహబూబ్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమాదేవి, చలువగాలి, అమరేష్, రామ్మోహన్, సామ్యుల్, భరత్‌కుమార్, నాయకులు బెక్కరి జనార్ధన్, శివశంకర్ పాల్గొన్నారు.

## పూజారిని కఠినంగా శిక్షించాలి

**కృష్ణ,ఆగష్టు 21 ప్రభాతవార్త :** దేవాలయంలో దళిత జంట వివాహాన్ని అడ్డుకుని కుల వివక్ష పాటించిన ఆలయ పూజారి, ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణిని కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి కల్పనలు డిమాండ్ చేశారు. కృష్ణ మండలంలోని ముడుమాల్ గ్రామంలో బుధవారం దళిత జంట ఓబులేష్, పద్మ దంపతులతో వారు మాట్లాడారు. ఈనెల 18న వారి పెళ్లి ఆలయంలో చేసుకోవడాన్ని అడ్డుకున్నారని దేవాలయ గేట్‌కు తాళం వేసి వెళ్లారని నూతన దంపతులు తెలిపారు. తప్పని పరిస్థితుల్లో గుడి మెట్ల వద్దే వివాహం చేసుకోవాల్సి వచ్చిందని వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డిబిఎఫ్ నాయకుడు నవీన్, గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు మారెప్ప, నాగప్ప, మహదేవ్,కృష్ణయ్య, తిమ్మప్ప, రాము పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ల కుటుంబాలకు ఆర్థికసాయం

**మక్తల్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** ఇటీవల మక్తల్‌కు చెందిన ముగ్గురు ఫొటోగ్రాఫర్లు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. దీంతో వారిపైనే ఆధారపడి జీవిస్తున్న వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. మక్తల్ ఫొటో అండ్ విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు మృతి చెందిన ఫొటోగ్రాఫర్లు రాఘవేంద్రచారి, మున్నూరు వెంకటేష్,మహేష్‌ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 22,600ల చొప్పున మొత్తం రూ. 67,800 లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు పాంరెడ్డి, శ్రీనివాస్ ఆచారి, ఆడెం రాఘవేంద్ర, మహ్మద్ హస్నొద్దిన్, రంకుల అశోక్, ఎం. సతీష్, కృష్ణ, మహ్మద్ మైబు, శంకర్, తిరుపతి, మోహన్, వెంకటేష్, కార్తీక్, అశోక్‌రెడ్డి, తిరుమలేష్, శంకర్, వెంకటేష్‌గౌడ్, వెంకటేష్, గోవిందు, పాషా, వెంకట్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

**లింగాల,ఆగష్టు 21 ప్రభాతవార్త :** విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 19వ తారీఖున అచ్చంపేట ఆర్టీసి డిపో బస్సును అచ్చంపేట నుంచి లింగాల మీదుగా కోడేరు వెళ్తున్న క్రమంలో యాపట్ల గ్రామానికి చెందిన కాశన్న, యాదమ్మ, రాణమ్మ ముగ్గురు కండక్టర్ ఎదుట దుర్భాషలాడుతు తన విధులకు ఆటంకం కలిగించిందని లింగాల పోలీస్ స్టేషన్‌లో శ్యామలమ్మ అనే కండక్టర్ ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## క్విజ్‌లో రాణించిన విద్యార్థులు

**రాజాపూర్,ఆగష్టు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటాక్ హెరిటేజ్ వారు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు సరళ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పలు పాఠశాలలో చదువుతున్న 7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ 10వ తరగతి విద్యార్థులు బుదీ ఓం కుమారి స్పందన మొదటి స్థానంలో నిలిచారు. వరుసగా 9వ తరగతి, 8వ తరగతి, 7వ తరగతి మొదటి బహుమతులు విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు క్విజ్ పోటీలలో పాల్గొనడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఈ క్విజ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఇంటాక్ హెరిటేజ్ వారు వారి సంస్థ సర్టిఫికెట్ ప్రధానం చేయ డం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, హెరిటేజ్ ఇంఛార్జి చంద్రకళ, వెంకటలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు సరళ, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, సరోజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి మడుగుల తోవ..!!

**వ్యవసాయ కార్యాలయానికి దారేది..?**



**భూత్పూర్,ఆగష్టు 21,ప్రభాతవార్త :** భూత్పూర్ మండల వ్యవసాయ కార్యాలయం మండల కేంద్రానికి సుదూరంగా ఏరిపారేసినట్లుగా ఉంది. కార్యాలయానికి దారి తెన్ను లేక వ్యవసాధికారిని కలిసేందుకు వచ్చే రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వర్షాకాలంలో అయితే ఇక చెప్పనలవి కాదు. చినుకు పడితేచాలు చిత్తడి చిత్తడిగా మారి వర్షపు నీటితో మడుగులు ,నీటి గుంటలు నిండి దారి పొడవునా జలమయంగా మారి తటాకాలను తలపిస్తూ నడిచేందుకు సైతం వీలులేకుండా ఉందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటి మడుగుల్లో అడుగు మీద అడుగేస్తూ కాల్వలను దాటినట్లు దాటుకుంటూ మండల వ్యవసాయ కార్యాలయానికి చేరుకోవాల్సిన దుస్థితేర్పడిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ కార్యాలయానికి ప్రత్యేక కార్యాలయం లేక మండల రైతు వేదికనే వ్యవసాయ కార్యాలయంగా వినియోగిస్తున్నారని రైతులు తమ గోడును వెళ్లగక్కుతున్నారు. ఇకనైన సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తమ కష్టాలను గుర్తించి మండల వ్యవసాయ కార్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని భూత్పూర్ మండల రైతులు కోరుతున్నారు.